# 100 ఎంబీపీఎస్ ప్లాన్ ఆవిష్కరించిన యాక్ట్ ఫైబర్‌నెట్




హైదరాబాద్: ఆప్టికల్ ఫైబర్ ఆధారిత ఇంటర్నెట్ టెక్నాలజీలో అగ్రగామి, వైర్డ్ బ్రాడ్‌బాండ్ విభాగంలో దేశంలోనే నాలుగో అతిపెద్ద ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ అయిన యాక్ట్ సంస్థ కార్యకలాపాలను వేగంగా విస్తరించడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఎంతగానో ప్రజాదరణ పొందిన మెజార్టీ మార్కెట్‌తో లీడర్‌గా ఉన్న బీమ్ ఫైబర్ ఇకపై యాక్ట్ ఫైబర్‌నెట్ కానుంది. ఈమేరకు సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ సీఈవో మాల మల్లాది మాట్లాడుతూ బ్రాండ్ బీమ్ ఫైబర్ యాక్ట్ ఫైబర్‌గా మారడం బ్రాండ్‌ను జాతీయ బ్రాండ్‌గా తీర్చిదిద్దడంలో మైలు రాయని పేర్కొన్నారు. దేశంలో ఇంటర్నెట్ బాగా చొచ్చుకెళ్లిన నగరాలలో హైదరాబాద్ ఒకటనీ, తమ సేవలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఈ నిర్ణయం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. యాక్ట్‌కు 100 శాతం అనుబంధ సంస్థ అయిన బీమ్ టెలికామ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడకంలో ముందంజలో ఉందన్నారు. 2009లో 30000కు పైగా కనెక్షన్లు ఉండగా, ప్రస్తుతం 6.50 లక్షల కనెక్షన్లతో అగ్రగామి బ్రాండ్లలో 4వ స్థానంలో నిలిచిందన్నారు. సమావేశంలో యాక్ట్ ఎండీ సుందర్‌రాజు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.